క్లుప్తంగా

దుర్గామాత ఉత్సవాల తేదీలు ఖరారు

రఘునాథపల్లి : రఘునాథపల్లిలో మే 3, 4, 5 తేదీల్లో విజయదుర్గామాత ఉత్సవాలు నిర్వహించేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ వద్ద యువకులు, కుల సంఘాల నాయకులు, గ్రామపెద్దలు సమావేశమయ్యారు. మే 3 నుంచి 5 వరకు నిర్వహించే ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

కోమటిరెడ్డిని కలిసిన 'నాగపురి'



జనగామ: బీఆర్‌ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం అకుంఠిత దీక్షతో పని చేయాలని ఎమ్మెల్యే చెప్పినట్లు తెలిపారు.

అభివృద్ధికి పాటుపడే అభ్యర్థికే మా మద్దతు

చిల్పూరు : పార్టీలతో గ్రామాలు అభివృద్ధి చెందవని, వ్యక్తులు ముఖ్యమని అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకే తమ పూర్తి మద్దతు అని పీఏసీఎస్ వైస్ చైర్మన్, గౌడ సంఘం నాయకుడు చిర్ర నాగరాజుగౌడ్ అన్నారు. మండలంలోని పల్లగుట్టలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ గ్రామాభివృద్ధి కోసం పాటు పడుతున్న చిల్పూరు ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీహరితో కలిసి అభ్యర్థి గెలుపునకు పూర్తి స్థాయిలో కృషిచేస్తామన్నారు. సమావేశంలో సుధాకర్, రత్నాకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, చేరాలు, ఆనందం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మోదీని ప్రధాని చేయాలి

నర్మెట: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మచ్చుపహాడ్, దొంగలచెలిమెతండాలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రంగు మురళి, బైరగోని ఆంజనేయులు, బైకాని రంజిత్, బైరగోని కుమార్, ఆంజనేయులు, రాకేష్, అజయ్, సాయినాథ్, నరేష్, సురేష్, శ్రీనివాస్, జగపతి, హుస్సేన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

చిల్పూరు : ఏడాది క్రితం నిలిపివేసిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలంటూ శుక్రవారం సీపీఎం నాయకులు రోడ్డు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేశ్ మాట్లాడుతూ మండలంలోని కృష్ణాజీగూడెంలోని 3వ వార్డులో గతేడాది ఫిబ్రవరి 19న సీసీ రోడ్డు నిర్మాణం కోసం రోడ్డును తవ్వి కంకర పోసి వదిలేశారు. నెల దాటినా పట్టించుకోకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగగా నేడు, రేపు అంటూ కాలయాపన చేశారు. కార్యక్రమంలో ఊరడి రవి, నారబోయిన భిక్షపతి, సాదం పరమేష్, సాదం రామరాజు పాల్గొన్నారు.

కడియంను కలిసిన శివునిపల్లి వాసులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లి మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మహిళలు హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కడియం శ్రీహరికి, కావ్యకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కాలనీలో పలు సమస్యలు నెలకొన్నాయని, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించాలని వారు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

రేపు బీఎల్‌వీ ప్రవేశ పరీక్ష

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6,7,9వ తరగతుల్లో ప్రవేశానికి నిర్వహించే బీఎల్‌వీ (బ్యాక్‌లాగ్ వెకెన్సీ) ప్రవేశపరీక్ష ఈనెల 21న ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కాళహస్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాలలో 189 మంది విద్యార్థులకు సెంటర్ కేటాయించబడిందన్నారు. ఘన్‌పూర్‌లో కేవలం 6,7 తరగతుల ప్రవేశంకానికి పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని, పరీక్ష సమయానికి గంట ముందే విద్యార్థులు హాజరుకావాలని సూచించారు.

అన్నదాతలకు కాంగ్రెస్ బాసట

● ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



కొత్తకాలనీలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

దేవరుప్పుల : కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు బాసటగా నిలుస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్తకాలనీలో ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామైఖ్య సంఘం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, తేమశాతం, తూకం కాంటా, గిట్టుబాటు ధర కల్పన వంటి వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడానికి కల్పించిన గిట్టుబాటు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేవాలని సూచించారు. దళారులను ఆశ్రయించి ధాన్యం అమ్ముకొని నష్టపోవద్దని సూచించారు. వారం రోజుల నుంచి ఎండలు ఎక్కువగా ఉన్నందున రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, హమాలీలు వడదెబ్బ తీవ్రతకు గురికాకుండా ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని రైతులకు సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల నాయకులు ఓడపల్లి రవీందర్, హరికృష్ణ గౌడ్, గణేష్, యాకస్వామి, వెంకన్న, సత్తయ్య, రవి, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ మాసంపెల్లి సాత్విక్, రంజిత్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

కొడకండ్ల : పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలంతా కలిసి సైనికుల్లా పనిచేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడుతూ గత ఎన్నికల్లో మార్పు పేరిట మోసపోయిన ప్రజలు మదన పడుతున్నారని, బీఆర్‌ఎస్ నుంచి వెళ్లిన వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మార్పును చూపిస్తారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు, రైతులు గోసపడుతున్నారని, బెదిరింపు రాజకీయాలకు పార్టీ శ్రేణులు ఎదురు తిరుగాలన్నారు. పార్టీకి గ్రామ, మండల కమిటీలో సుప్రీం అన్నారు. ఈ సందర్భంగా జీబీతండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు విజయ్‌కుమార్ దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాడు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, జెడ్పీటీసీ సత్తమ్మ, గాంధీనాయక్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

స్వయంకృషితోనే ఆర్థికాభివృద్ధి

దేవరుప్పుల : యువత స్వయంకృషితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కోలుకొండలో కామని నర్సింహ్మస్వామి ఏర్పాటు చేసిన ఓ షాపును ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగలదయాకర్, చింత రవి, పీఏసీఎస్ మాజీ వైస్‌చైర్మన్ మోహన్, యాకస్వామి, మాజీ సర్పంచ్ రవి, ప్రవీణ్, ఎల్లేష్, పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి

జనగామ: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 21న జరిగే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి నామినేషన్‌కు జనగామ నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, నాయకులు, పెద్దఎత్తున తరలిరావాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. సీఎంతో పాటు మంత్రులు, ఎన్నికల సమన్వయకర్త, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరు కానున్నట్లు చెప్పారు. పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ముఖ్యులు, యువజన, మహిళా, అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, ఎస్సీ, కర్షక, కార్మిక మేధావులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు పలకాలని ఆయన తెలిపారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



జనగామ : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ: జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో పాటు కౌన్సిలర్ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో 4వ వార్డు కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలం, ముఖ్యనాయకులు ఆరుట్ల లోకమంతరెడ్డి, గుజ్జుల తుకారం, తొట్టె నర్సింగ్‌యాదవ్, పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, ధర్మ గోవర్ధన్‌రెడ్డి, కాగితపురం మహేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, శివరాత్రి కుమార్, రవీందర్, అనిల్, శివరాత్రి అఖిల్ పాల్గొన్నారు.

కొడకండ్ల : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్‌ఎస్ నుంచి శుక్రవారం పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరగా వారికి ఝాన్సీరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సోమనర్సయ్య, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్దుల్లా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రంజిత్‌రెడ్డి

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి శుక్రవారం రాత్రి టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిర సమక్షంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పాశం సురేష్, లింగారెడ్డి, మహేందర్, సురేష్, రమేష్ నాయక్, ఎల్లయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



జఫర్‌గఢ్ : ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

బచ్చన్నపేట : పార్లమెంటు ఎన్నికల్లో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. శుక్రవారం మండలంలోని కట్కూర్, బోనకొల్లూర్ గ్రామాల్లో పర్యటించి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అలాగే వృద్ధుల వద్దకు వెళ్లి వారికి కల్పించే సదుపాయాలను తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో చేతకాని వారు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చి పోలింగ్ కేంద్రాల్లో ఓటును వేయడం లేదన్నారు. అలాంటి వారి కోసం పలు సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటర్లు ప్రలోభాలకు గురికావొద్దు

జఫర్‌గఢ్: ఎన్నికల సమయంలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని తహసీల్దార్ ఆంజనేయులు కోరారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్‌లిస్టులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినిగించుకోవాలన్నారు. ఎంపీడీఓ సుమన్, డీటీ హరిప్రసాద్, ఆర్ఐ అనిల్‌బాబు, హెచ్‌ఎం గణేష్‌రెడ్డి, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఆత్మహత్య కేసులో భార్య, కుమారుడి అరెస్ట్

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్‌కు చెందిన మహ్మద్ అఫ్జల్(59) ఆత్మహత్య కేసులో భార్య, కుమారుడు నిందితులుగా తేలారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేపట్టిన విచారణలో నిజం తేలడంతో భార్య, కుమారుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై డి.నరేష్ తెలిపారు. గ్రామానికి చెందిన ఎండీ.విజాన్బినికి కుమారులు అఫ్జల్, అన్వర్, కుమార్తెలు గౌసియా, సఫియా ఉన్నారు. అన్వర్ అనారోగ్యంతో మరణించగా విజాన్బిని మిగతా పిల్లల వద్ద ఉంటోంది. ఏడాది క్రితం విజాన్బిని ఆకునూరులోని పెద్ద కూతురు గౌసియా వద్దకు వెళ్లింది. వారు ఇంటి నిర్మాణం చేపట్టగా ఇటీవల తల్లిని ఫతేషాపూర్‌లోని సోదరుడు అఫ్జల్ ఇంటి వద్ద వదలడానికి రాగా అఫ్జల్ భార్య సఫియాబేగం, కుమారుడు జమీల్ నిరాకరించి దూషించారు. దీంతో మనస్తాపం చెందిన అఫ్జల్ ఈనెల 13న నిడిగొండ శివారులో పురుగుల మందు తాగి అల్లుడికి ఫోన్ చేసి తాను చనిపోతున్నట్లు తెలిపాడు. కుటుంబ సభ్యులు ఘటనాస్థలికి చేరుకొని అఫ్జల్‌ను వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందు తూ ఈనెల 14న మరణించాడు. మృతుడి తల్లి ఫి ర్యాదు మేరకు విచారణ చేపట్టి నిందితులను అ రెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై తె లిపారు.

బైకు దొంగ అరెస్ట్

రఘునాథపల్లి: ఇటీవల బైకు దొంగిలించి తిరుగుతున్న దొంగను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు త రలించినట్లు ఎస్సై డి.నరేష్ శుక్రవారం తెలిపారు. మండలంలోని కంచనపల్లికి చెందిన ఎలిషాల ఉప్పలయ్య ఈ నెల 9న తన ద్విచక్రవాహనంపై పొలం వద్దకు వెళ్లాడు. బైకు నుంచి తాళం తీయకుండా అలాగే గట్టుపై ఉంచి గడ్డిమోపు తీసుకరావడానికి వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తి వాహనాన్ని అపహరించాడు. గడ్డిమోపుతో తిరిగి వచ్చి చూడగా బైకు లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శుక్రవారం నిడిగొండ వద్ద ఎస్సై వాహనాలు తనిఖీ చేస్తుంగా వలివేల్పులకు చెందిన ఇరగదిండ్ల భాస్కర్ బైకుపై వస్తూ పోలీసులను చూసి తిరిగి వెనక్కి వెళ్తుండగా వెంటనే పోలీసులు పట్టుకున్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు అడగడంతో నిజం ఒ ప్పుకున్నాడు.బైకును స్వాధీనం చేసుకొని భాస్కర్‌ను అ రెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నాటుసారాయి తయారీ కేసులో ఒకరికి జైలు

చిల్పూరు: అక్రమంగా నాటుసారా తయారీ, అమ్మకాలు సాగిస్తున్న ఇద్దరిలో ఒకరికి జైలుశిక్ష పడగా మరొకరికి రూ. 50 వేల జరిమానా విధించారు. ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు అందించిన కథనం ప్రకారం.. మండలంలోని లింగంపల్లి పరిధిలోని యాపల్‌బోల్‌తండాకు చెందిన ముడావత్ చత్రు, కొమ్మురాజుల ఎల్లయ్యలు అక్రమంగా నాటుసారా తయారీ, అమ్మకాలు కొనసాగిస్తున్నారు. గతంలో తయారు చేసిన సారాను విక్రయించేందుకు వెళ్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి తహసీల్దార్ సరస్వతి ఎదుట బైండోవర్ చేయగా రూ. 3లక్షల పూచీకత్తుపై బయటకు వచ్చారు. తిరిగి శుక్రవారం ఇద్దరు కలిసి నాటుసారా విక్రయానికి వెళ్తుండగా పక్కా సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట హాజరుపర్చినట్లు తెలిపారు. ఎస్సై నరేష్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి యువకుడి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రమాదవశాత్తు గుర్తుతెలియని రైలు నుంచి పడి బానోతు గాంధీలాల్(24) మృతి చెందిన సంఘటన మండలంలోని స్టేషన్‌ఘన్‌పూర్-నష్కల్ రైల్వేస్టేషన్ల మధ్య శుక్రవారం ఉదయం జరిగింది. కాజీపేట జీఆర్‌పీ ఎస్సై మొహినుద్దీన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కోమట్లగూడెం మండలం గిద్దెవాగిగూడేనికి చెందిన బానోతు గాంధీలాల్ హైదరాబాద్‌లో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మణుగూరు నుంచి సికింద్రాబాద్‌కు రైలులో వెళ్తుండగా స్టేషన్‌ఘన్‌పూర్-నష్కల్ రైల్వేస్టేషన్‌ల మధ్యలో అప్‌లైన్‌లో 307/23-25 కి.మీ మార్క్ వద్ద రైలు నుంచి ప్రమాదవశాత్తు పడి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న కాజీపేట జీఆర్‌పీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడిని గుర్తించి మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్సై తెలిపారు.

ఆసుపత్రికి వెళ్తూ.. అనంతలోకాలకు



అశోక్ (ఫైల్)

బచ్చన్నపేట : జబ్బుకు వైద్యం చేయించుకోవడానికి ఆస్పత్రికి వెళ్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సందెల అశోక్ (65) సిద్దిపేట ఆస్పత్రిలో చూపించుకోవడానికి తన స్కూటీపై ఉదయం బయలుదేరాడు. సిద్దిపేట జిల్లా దుద్దెడ మూలమలుపు వద్ద టాటాఏస్ వాహనం అతి వేగంగా వచ్చి అశోక్ స్కూటీని ఢీకొనడంతో రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై కుకునూర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శవాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య బాల్‌లక్ష్మి, ముగ్గురు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలో శ్రీఉమా నీలకంఠ పరమేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి 24 వరకు నిర్వహించనున్న ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం వారు ఆవిష్కరించారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎల్లయ్య మాట్లాడుతూ ప్రసిద్ధిచెందిన శివాలయం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ ప్రచార వాహనాలు ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు సంబంధించిన ప్రచార వాహనాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్థానిక కాంగ్రెస్ కార్యాలయం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రచార వాహనాలను గల్లీగల్లీలో, వాడవాడలా విస్తృతంగా తిప్పుతూ ముమ్మర ప్రచారం చేయాలన్నారు.

తక్షణమే స్పందిస్తే నష్టాన్ని తగ్గించొచ్చు

పాలకుర్తి టౌన్: అగ్నిప్రమాదం జరిగినప్పుడు తక్షణమే స్పందిస్తే ఆస్తి నష్టం తగ్గించవచ్చని అగ్నిమాపక కేంద్రం ఫైర్ అధికారి సిహెచ్.శ్రీరాములు అన్నారు. జాతీయ అగ్నిమాపక భద్రతా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వాటర్ డెమో ద్వారా అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

బచ్చన్నపేట : ప్రతి ఉద్యోగి అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు లభిస్తుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, ఎంఈఓ భగవాన్‌దాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొడవటూర్ ప్రాథమిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన నేతి కొప్పుల అరుణకు వీడ్కోలు సమావేశాన్ని బాలమల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరుణ దంపతులకు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు.

కర్రలతో కొట్టి చంపిన వ్యక్తుల ఆచూకీ తెలపండి



జనగామ: జనగామ ఆర్టీసీ చౌరస్తాలో ఇటీవల బాణాపురం గ్రామానికి చెందిన బోయిన భాస్కర్‌ను కర్రలతో కొట్టి అతని చావుకు కారణమై, తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తులను పట్టించిన వారికి పారితోషికం ఇవ్వబడుతుందని సీఐ రఘుపతిరెడ్డి శుక్రవారం తెలిపారు. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ తెలిసిన వారు 8712685202 (సీఐ), 8712685260(ఎస్సై), 8712685302 (పోలీస్టేషన్) నంబర్లకు సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

నామినేషన్‌కు తరలిన సీపీఎం శ్రేణులు



జనగామ రూరల్: భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్ దాఖలుకు శుక్రవారం జనగామ జిల్లా నుంచి సీపీఎం నాయకుల భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కనకారెడ్డి జెండా ఊపి డీసీఎంలను వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి పోరాటాల వారధిగా అనేక ఉద్యమాలు చేసి ప్రజల కోసం పని చేసే సీపీఎం అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని అన్నారు తరలిన వారిలో ట్రాన్స్‌పోర్ట్ రంగం రాష్ట్రకార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, అహల్య, ప్రకాష్, రమేష్, విజేందర్, నరేందర్, ఉపేందర్, దేవదానం, లింగం, వెంకటమల్లయ్య, తదితరులు ఉన్నారు.

పనిచేసే వారికి పట్టం కట్టండి

బచ్చన్నపేట : ప్రజాసమస్యల కోసం పోరాడుతూ వారి సమస్యలను తీర్చడానికి పని చేసే నాయకుడికి పట్టం కట్టాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల నుంచి సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా జహంగీర్ నామినేషన్ వేస్తుండగా మద్దతుగా పలువురు వాహనాల్లో భువనగిరికి తరలివెళ్లారు.

పిల్లలకు ప్రాథమిక విద్య ముఖ్యం



స్టేషన్‌ఘన్‌పూర్ : స్కూల్‌డేలో కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, తల్లులు



జనగామ రూరల్ : గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న చిన్నారులు

స్టేషన్‌ఘన్‌పూర్: పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో ముఖ్యమని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా నేర్పించే విద్యతో పిల్లలు మానసికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారని ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని చంద్రు తండాలోని అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం అంగన్‌వాడీ స్కూల్‌డేను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు అసెస్మెంట్ కార్డులను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటచారి, పంచాయతీ కార్యదర్శి శారద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య పాల్గొన్నారు.

పిల్లల అభివృద్ధికి అంగన్‌వాడీల తోడ్పాటు

జనగామ రూరల్: పిల్లల అభివృద్ధికి అంగన్‌వాడీలు తోడ్పాటు అందిస్తున్నాయని అంగన్‌వాడీ టీచర్ అనిత, భాగ్య అన్నారు. శనివారం పట్టణంలోని అంబేడ్కర్‌నగర్, సంజయ్ నగర్, ఇండస్ట్రీయల్ కాలనీ, ధర్మకంచ, బెగ్గర్ కాలనీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు.

రఘునాథపల్లి: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారాయణపురం, నిడిగొండ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం స్కూల్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడెంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య పాల్గొని మాట్లాడారు.

చిల్పూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే చిన్నారుల ఆరోగ్యంతో పాటు చదువుపై తల్లుల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం.రవిబాబు, సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవిలు అన్నారు. మండలంలోని మల్కాపూర్‌లోని పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం 1, 2 ,3 ,4 కేంద్రాల పిల్లలతో స్కూల్‌డే నిర్వహించారు.

జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుందరి, సీహెచ్ సంధ్యారాణి, రజిత, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండలంలోని చిన్నమడూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే మాదిరిగా ఈసీసీఈ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ కౌమరదశ బాలికల నుంచి మొదలుకొని గర్భిణుల పరిరక్షణతోపాటు పుట్టిన ప్రతి శిశువుకు ఓనమాలు నేర్పి ప్రాథమిక విద్య ప్రవేశానికి బాసటగా నిలుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తరిగొప్పుల : గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు, పిల్లలకు పోషకాహారంపై ఆయా గ్రామాల అంగన్‌వాడీలు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత అన్నారు. శుక్రవారం అబ్దుల్ నాగారంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ డేను నిర్వహించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్మెట: బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కొడకండ్ల : మండలంలోని రామవరంలో బాధిత కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మేటి నర్సయ్య కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో గాయపడిన తండ సోమయ్యను ఆయన పరామర్శించారు.

నర్మెట: మండలకేంద్రానికి చెందిన తండ్రీ కొడుకులు దేవరకొండ అంజయ్య, వెంకటేష్, అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా గోపగోని చంద్రయ్య గురువారం మృతి చెందాడు. డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి పార్టీ శ్రేణలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి బియ్యం, సరుకులు అందజేశారు. పరామర్శించిన వారిలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి అశోక్, మండల మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నున్సావత్ రామకృష్ణ, తిరుపతి, రాజేష్, శ్రీనివాస్ ఉన్నారు.